క్లుప్తంగా

పరీక్షలకు అనుగుణంగా ఎరువులు వాడాలి


భూసార పత్రాలు అందుకున్న రైతులు

వేటపాలెం: రైతులు తమ పంట భూముల్లో మట్టినమూనాల సేకరించి భూసార పరీక్షలు చేయించు కోవాలని మండల వ్యవసాయ అధికారి ఐ కాశీవిశ్వనాథ్ తెలిపారు. మండల పరిధిలోని పందిళ్లపల్లిలో-1 ఆర్‌బీకే పరిధిలో వ్యవసాయ అడ్వైజరీ బోర్డు సమావేశం సోమవారం నిర్వహించారు. సమావేశంలో ఏఓ మాట్లాడుతూ రైతు భూసార పరీక్షలకు అనుగుణంగా వారి సాగు చేసే భూముల్లో ఎరువులు వాడాలని సూచించారు. మోతా దుకు మించి ఎరువులు ఉపయోగించుకోవడం వల్ల అధిక ఖర్చు చేయాల్సి ఉంటుందని చెప్పారు. అనంతరం భూసార పరీక్ష పత్రా లను రైతులకు అందజేశారు. కార్యక్రమంలో ఏపీసీఎస్‌ఎఫ్ పి భారతి, వీఏఏ సీహెచ్ రాజేష్, సీహెచ్ చెన్నయ్య పాల్గొన్నారు.

సీఐ లక్ష్మణ్ బాధ్యతల స్వీకరణ


బాధ్యతలు స్వీకరిస్తున్న సీఐ లక్ష్మణ్

అద్దంకి: బాపట్ల జిల్లా బాపట్ల డివిజన్ సంతమాగులూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా రేంజ్ కార్యాలయం నుంచి ఎం లక్ష్మణ్‌ను నియమిస్తూ పోలీసు ఉన్నతాధికారులు సోమవారం ఉత్త ర్వులు జారీ చేశారు. దీంతో గత సీఐ బదిలీతో ఖాళీగా ఉన్న సీఐగా లక్ష్మణ్ బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పర్యవే క్షణకు ప్రాధాన్యత ఇస్తారని చెప్పారు.

గణితం పరీక్షకు 639 మంది హాజరు

పర్చూరు: పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో భాగం గా పర్చూరులోని ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్, వైఆర్ హైస్కూల్, నాగులపాలెంలోని ఎస్‌ఎఫ్‌ఎస్ హైస్కూల్, అన్నంభొట్లవారిపాలెంలోని జెడ్పీ హైస్కూల్‌లోని నాలుగు పరీక్ష కేంద్రాల్లో సోమవారం గణితం పరీక్ష నిర్వహించారు. కేం ద్రాల్లో మొత్తం 643 మంది విద్యార్థులకుగాను 639 మంది హాజరైనట్లు ఎంఈవో నాగేశ్వర రావు తెలిపారు. నలుగురు విద్యార్థులు గైర్హాజరు అయినట్లు తెలిపారు.

పరీక్ష కేంద్రం తనిఖీ

స్వర్ణ(కారంచేడు): మండలంలోని స్వర్ణ గ్రామం లోని ఉన్నత పాఠశాలలో జరుగుతున్న 10వ తరగతి పరీక్ష కేంద్రాన్ని స్క్వాడ్ అధికారులు తనిఖీలు చేశారు. కారంచేడు ఎంపీడీవో రమేష్ బాబు పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థులతో మాట్లా డుతూ ఎవరూ కాపీయింగ్‌కు పాల్పడవద్దన్నారు. మంచి భవిష్యత్‌ను ఎవరూ నాశనం చేసుకో వద్దని సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ గంగాధర్ కేంద్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. మొత్తం 148 మంది విద్యార్థులకుగాను అందరూ హాజర య్యారని ఎం దేవదత్తం తెలిపారు, డిపార్ట్‌మెం టల్ ఆఫీసర్ హైమావతి, సిట్టింగ్ స్క్వాడ్ మధుసూదనరావులు పాల్గొన్నారు.

అత్తింటివారిపై వేధింపుల కేసు

మార్టూరు: అదనపు కట్నం కోసం వేధిస్తు న్నారని అత్తింటివారిపై కేసు నమోదైంది. పోలీ సుల వివరాల మేరకు.. రాజుపాలెం గ్రామా నికి చెందిన మందా శ్రీకీర్తికి ఐదేళ్ల క్రితం చీరాల విఠల్‌నగర్‌కు చెందిన రైల్వే ఉద్యోగి మందా విజయ్‌తో వివాహం జరిగింది. వీరికి ముగ్గులు అమ్మాయిలు సంతానం. భర్త, అత్త, ఆడపడుచు వివాహం జరిగినప్పటి నుంచి అదనపు కట్నం కోసం వేధిస్తున్నారని సోమవారం కూడా తనను ఇంటి నుంచి గెంటి వేసి శారీరకంగా హింసించారంటూ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ క్రమం లో శ్రీకీర్తి భర్త మందా విజయ్, అతని కుటుం బ సభ్యులు సంతోషం, పంది సుమన్ చంద్ర, పంది నీలిమ, చింతగుంట జవహర్, చింత గుంట మీనా ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. సోమవారం రాత్రి కేసు నమోదు చేసినట్లు పోలీస్ అధికా రులు తెలిపారు.

సన్న, చిన్నకారు రైతులకు ఉపాధి ఊతం

అద్దంకి: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఐదు ఎకరాల లోపు సన్న, చిన్నకారు రైతులకు పండ్ల మొక్కలను ఉచితంగా అందజేయనున్నట్లు ఏపీవో గాయత్రి సోమవారం ఒక ప్రకటనలో తెలి పారు. అర్హులైన రైతులకు నిమ్మ, మామిడి, సపోటా, బత్తాయి, కొబ్బరి, డ్రాగన్ ఫ్రూట్, జామ, తైవాన్ జామ, గులాబీ, మల్లె, సీతాఫ లం, యాపిల్ బేర్, దానిమ్మ, నేరెడు, మునగ మొక్కలను ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు. అవకాశాన్ని సన్న చిన్నకారు రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

రైతు భరోసాకు అందని రైతులకు అవకాశం

అద్దంకి రూరల్: అర్హత ఉండి రైతు భరోసా వర్తించని రైతులు ఆర్బీకేల్లో దరఖాస్తు చేసుకో వాలని వ్యవసాయాధికారిణి ఎస్‌పీపీ కుమారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రైతు భరోసా సాయానికి పట్టాదారు పాస్ పుస్తకం, 1బీ, ఆధార్, బ్యాంక్, ఫోన్ నంబరుతో సంప్రదిం చాలని కుమారి కోరుతున్నారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

● నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్

చినగంజాం/కారంచేడు: ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలలోకి విస్తృతంగా తీసుకొని వెళ్లి అవగాహన కల్పించడం తో పాటు వాటిని అర్హులైన వారికి వర్తింపజే యాలని పర్చూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్ పేర్కొన్నారు. సోమవారం ఆయన మండలంలోని పెదగంజాం గ్రామంలోని సచివాల యం-1 పరిధిలో 'గడప గడపకు మన ప్రభుత్వం -మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాల్లో భాగం గా ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఇందులో భాగంగా పెదగంజాం గ్రామానికి విచ్చేసిన ఆమంచికి గ్రామంలో భారీ స్వాగతం లభించింది. పెదగంజాం వైఎస్సార్ సీపీ నాయకులు ఆయనకు గజమాలతో స్వాగతం పలి కారు. అనంతరం ఆయన స్థానిక నాయకులు, కార్య కర్తలతో సమావేశమై స్థానిక సమస్యల గురించి మాట్లాడి అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఆయా కుటుంబాలు పొందిన లబ్ధి, ఇంకను ప్రభుత్వ పథకాలకు అర్హులైన వారు గురించి ఆయన విచారిస్తూ, భవిష్యత్‌లో వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని తిరిగి తెచ్చుకుందామంటూ ఆయన ఆయా కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ఇం దులో భాగంగా ఆయన గ్రామంలోని ప్రధాన కూడ లిలో ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలల వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రతి ఇంటి వాకిట్లో మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్‌లను ఆయనే స్వయంగా అంటించారు. కుటుంబ సభ్యులకు ప్రభుత్వం నుంచి ఆ కుటుంబం పొందిన లబ్ధి వివ రాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రం అం దజేశారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికా రులు ఏఈపీఆర్ దాసు, హౌసింగ్ ఏఈ రాజశేఖర్, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ రామకుమార్, ఏపీఎం అంజి బాబు, పంచాయతీ కార్యదర్శి ఎం భారతి, వైస్ ఎం పీపీ కాటుకూరి బాబురావు, పెదగంజాం గ్రామ సర్పంచ్ నక్కల కృష్ణ, మున్నం నాగేశ్వరరెడ్డి, ఎంపీ టీసీ ఎంపీటీసీలు యల్లావుల తిరుపతిరావు, ఆమం చి వెంకట సుబ్బారావు, కొండూరి గోవింద్, రాం బాబు, కారంచేడు ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు, ఆసోది వెంకటేశ్వరరెడ్డి, కోకి సుబ్బారెడ్డి, బొడ్డు శం కరరెడ్డి, కోమట్ల శివారెడ్డి, మాచవరపు మధు, ఎం శ్రీరామ్మూర్తి రెడ్డి,సోమయ్య, కే భావయ్య, నల్లమోపు సుబ్బారెడ్డి, దేవరకొండ శ్రీను, పాదర్తి ప్రకాష్, వీవీఆర్ ప్రసాద్, మారెళ్ల రామకృష్ణ, కేవీ సుబ్బారావు చౌదరి, పల్లపోలు లక్ష్మీనారాయణ, ఎం నాగాంజనేయరెడ్డి, అక్కల చంద్ర, రంగారెడ్డి, పీ శ్రీను, దేవా, బొద్దు జనార్దనరెడ్డి, కోడూరి సుబ్బా రావు, కోమట్ల సింగారెడ్డి, పొదిలి రాఘవ, బాలచం ద్రారెడ్డి, రమణారెడ్డి, రామకృష్ణ, సుభాని, సచివా లయ సిబ్బంది, ఆరోగ్య, ఆశ, అంగన్‌వాడీ కార్యక ర్తలు, మహిళా పోలీసులు, సచివాలయ కన్వీ నర్‌లు, గృహసారథులు, నాయకులు పాల్గొన్నారు.


పెదగంజాంలో లబ్ధి పొందిన వివరాలు తెలియజేస్తున్న ఆమంచి

■ ఇంటింటా జగనన్న అందించిన సంక్షేమ పథ కాలు, ఆయన పేద ప్రజలకు అందించిన అభివృద్ధి కార్యక్రమాలే వినిపిస్తున్నాయని కారంచేడు మం డల జేసీఎస్ కన్వీనర్ యార్లగడ్డ శ్రీకాంత్ అన్నారు. సోమవారం ఆయన మండల కేంద్రం కారంచేడు, స్వర్ణ గ్రామాల్లో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్ర మంలో పైగ్రామాల సచివాలయ కన్వీనర్లు ముమ్మ రంగా పనిచేస్తున్నారన్నారు.

మార్టూరు: మార్టూరు బలరాం కాలనీలో సోమవారం జగనన్న నువ్వే మా నమ్మకం, నువ్వే మా భవిష్యత్ అంటూ పార్టీ నాయకులతో ప్రచారం నిర్వహించారు. బీసీ నాయకుడు అడకా గంగయ్య ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి స్టిక్కర్‌లు అంటించారు. పీర్ల చావిడి ప్రాంతంలో మండల కన్వీనర్ పఠాన్ కాలేషావలి, గడ్డం మస్తాన్‌వలి తది తర నాయకుల ఆధ్వర్యంలో గడప గడపకు తిరిగి స్టిక్కర్‌లు అంటించారు.

■ ఇంకొల్లులోని పలు ప్రాంతాల్లో మండల పార్టీ కన్వీనర్ బండారు ప్రభాకరరావు ఆధ్వర్యంలో సచి వాలయం 1,2,3,4 లలోని అంకమ్మ కాలనీ, స్టాలిన్ పేట, హనుమోజిపాలెంలో కార్యక్రమాన్ని నిర్వ హించారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ మస్తాన్ వలి, అమ్మిశెట్టి శ్రీనివాసరావు, బండ్ల వెంకట సుబ్బారావు, ధనుంజయరాజు, ఉస్మాన్,ఎస్‌కే రఫి, లక్ష్మయ్య, పవన్, కోటి నాగులు, మహేష్, వెం కట్,సురేష్, శ్రీలత, లక్ష్మి, ప్రసాద్, పూర్ణ,దిలీప్, అయ్యప్ప స్వామి, శ్రీను, సలీం, షమీం, మాలి క్,పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

యద్దనపూడి/చినగంజాం: సీఎం వైఎస్ జగన్‌మో హనరెడ్డి ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని వారి సంక్షేమానికే ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి వారి అభ్యున్నతికి పాటు పడుతున్నారని జెడ్పీ టీసీ చుండి లక్ష్మీనారాయణమ్మ అన్నారు. సోమవారం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం లో భాగంగా మండలంలోని తనుబొద్దివారిపాలెం గ్రామంలో జేసీఎస్ కన్వీనర్ ధూళిపాళ్ల వేణు ఆధ్వ ర్యంలో గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వం ప్రతి ఒక్కరికి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మువ్వల రాంబాబు, తనుబొద్దివారిపాలెం, మున్నంగి వారి పాలెం, చిమటావారిపాలెం సర్పం చ్‌లు చల్లా అన్నపూర్ణమ్మ, మున్నంగి బసివిరెడ్డి, గనిపిశెట్టి వెంకటరావు, తనుబొద్ది వీరారెడ్డి నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వింజనంపాడు గ్రామంలో వైఎస్సార్ సీపీ నాయకులు చిలుకూరి కృ ష్ణయ్య, గ్రామ సర్పంచ్ తూమాటి సుమలత బాల కృష్ణ గారి ఆధ్వర్యంలో 1,4, 7వ వార్డు నందు స్థానిక వలంటీర్ కొప్పెర్ల ఇస్సాకు, గృహ సారథులు సుదర్శన్, సునీతలతో కలిసి గడప గడప తిరిగి స్టిక్కర్లు అంటించారు.


కారంచేడులో పథకాల అమలు తీరును తెలియజేస్తున్న నాయకులు


ఇంటి వాకిట మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్ అతికిస్తున్న ఆమంచి

■ మండల కేంద్రమైన చినగంజాంలో మండల ఎస్సీ సెల్ కన్వీనర్ పాదర్తి ప్రకాష్ ఆధ్వర్యంలో వారు ఇంటింటికి తిరిగి మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్‌లను ఇంటి వాకిట అంటించి ఆయా కుటుం బ సభ్యులకు ప్రభుత్వ పథకాలను వివరించారు. కార్యక్రమంలో పఠాన్ సుభానీ, షేక్ సుభాని, పత్తి పాటి రామయ్య, సచివాలయ కన్వీనర్ పాదర్తి దాని యేలు, ప్రసన్న, గృహ సారథులు బాలు, బడుగు రాజులు పాల్గొన్నారు.


వింజనంపాడులో..


చినగంజాంలో ప్రచారం నిర్వహిస్తున్న గృహసారథులు


ఇంకొల్లులో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు


మార్టూరు బలరాం కాలనీలో..

నిరాదరణ బాలల కోసం మిషన్ వాత్సల్య

పర్చూరు: నిరాదరణకు గురైన బాలబాలికలను ఆదుకునే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం మిషన్ వాత్సల్య పథకాన్ని ప్రారంభించిందని అర్హులైన అభ్యర్థులు అందరూ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీడీపీఓ సుభద్ర సోమవారం తెలి పారు. ఈ సందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ అనాథ బాలబాలికలు, తల్లిదండ్రులను కోల్పో యిన వారు, తల్లిదండ్రులకు దూరమైనవారు, తల్లి లేక తండ్రిని కోల్పోయిన వారు, విడాకులు తీసు కున్న లేదా కుటుంబం వదిలేసిన తల్లి పిల్లలు, అనాథ, ఇతర కుటుంబ సభ్యులతో కలిసి నివసి స్తున్న అనాథ బాలబాలికలు, ప్రాణాంతక వ్యాధు లతో బాధపడుతున్న తల్లిదండ్రులు పిల్లలు ఆర్థికం గా, శారీరకంగా పిల్లలను పెంచలేని నిస్సహాయ తల్లిదండ్రులు పిల్లలుపై పథకానికి అర్హులని తెలి పారు. ఆయా ప్రాంతాలకు చెందిన గ్రామ మహిళ కార్యదర్శి, అంగన్‌వాడీ కార్యకర్త దరఖాస్తులను పూర్తిచేసి ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి కార్యాలయం లో ఈ నెల 15వ తేదీలోపు అందజేయాలని తెలిపారు.

250 మందికి వైద్యపరీక్షలు

చినగంజాం: కిమ్స్ హాస్పిటల్ ఒంగోలు ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం 250 మంది రోగు లకు వైద్యపరీక్షలు నిర్వహించారు. చినగంజాం డాక్టర్ వెంకటేశ్వరరావు హాస్పిటల్ నందు నిర్వహించిన వైద్యశిబిరాన్ని జెడ్పీటీసీ ఆసోది భాగ్యలక్ష్మి సహకారం తో ఏర్పాటు చేయగా మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఆసోది బ్రహ్మానందరెడ్డి వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. వైద్య శిబిరం నందు ఎముకలు, కీళ్ల, నరాలు, దంతాలు, కంటి వ్యాధులు, గర్భాశయ వ్యాధి నిపుణులు, సాధారణ వ్యాధులు, చర్మవ్యాధు లకు సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించారు. 80 మందికి ఒంగోలులోని కిమ్స్ హాస్పిటల్‌లో ఆరోగ్యశ్రీ, ఈఎస్ఐ, ఈహెచ్ఎస్ కార్డుల ద్వారా ఉచితంగా ఆప రేషన్ నిర్వహిస్తామని మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ షేక్ రఫి తెలిపారు. వైద్యశిబిరం నందు ఆప్తామాలజిస్ట్ డాక్టర్ రామాంజనేయులు, సునీల్, రాణి, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.


రోగులకు సూచనలిస్తున్న వైద్యుడు రామాంజనేయులు

ఎస్ఈబీ ఎస్సైకు ప్రశంస పత్రం

అద్దంకి రూరల్: అద్దంకి ఎస్ఈబీ ఎన్‌ఫోర్స్‌మెంట్ సర్కిల్ ఇన్స్‌స్పెక్టర్ పీ. రమేష్‌బాబుకు అధికారుల నుంచి ప్రశంస పత్రం అందుకున్నారు. సోమవారం రాత్రి రాష్ట్ర ఎస్ఈబీ కమిషనర్ నుంచి ప్రశంస పత్రాన్ని అందుకున్న తెలిపారు. అక్రమ మద్యానికి సంబంధించి సుమారు 40 వేల కేసులు పట్టుకున్నం దుకు కమిషనర్ ఏ. రవిశేఖర్ నుంచి ప్రశంస పత్రం లభించినట్లు తెలిపారు. సీఐకి ఎస్సై, సిబ్బంది అభినందనలు తెలిపారు.



కమిషనర్ నుంచి ప్రశంస పత్రం అందుకున్న ఎస్ఈబీ సీఐ

చల్ల చల్లగా.. తీయ తీయగా


తాటి ముంజలు..

వేటపాలెం: సమ్మర్ ఇప్పటి నుంచే హాట్ హాట్‌గా ఉంటోంది. ఉదయం 8 గంటల నుంచే భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. బయటకు అడుగేయాలంటే ఆలోచించాల్సిన పరిస్థితి వచ్చేసింది. మండే ఎండల నుంచి ఉపశమనం కోసం జనం కూల్ డ్రింకులు, మజ్జిగ, పండ్ల రసాలు కోసం తాగడానికి ఇష్ట పడుతున్నారు. వేటపాలెం ప్రధాన సెంటర్ల కూడళ్లలో, ప్రధాన రహదారుల వెంట తాటి ముంజలు, పుచ్చకాయలు, కొబ్బరికాయలు. చెరకు రసాలు, మజ్జిగ వంటి వాటి అమ్మకాలు ఆశాజనంగా సాగుతున్నాయి. ఎండలు ఇప్పుడే ఇలా ఉంటే మే, జూన్‌లో ఎలా ఉంటాయోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.


వన్‌వే రోడ్డులో చెరకు రసం విక్రయాలు


ప్రధాన రహదారి పక్కన పుచ్చకాయల వ్యాపారం

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు


ఉప్పలపాడులో సంక్షేమ పథకాలు వివరిస్తున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

● శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

అద్దంకి రూరల్/జే.పంగులూరు: జగనన్న పాలనలో కులమతాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సం క్షేమ పథకాలు అందుతున్నాయని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మ న్, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణ చైతన్య అన్నారు. సోమవారం సాయంత్రం మండలం లోని ఉప్పలపాడు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ సంక్షేమ పథ కాలు అందుతున్న తీరును ప్రజలకు అడిగి తెలుసు కున్నారు. కరోనా సమయంలో ప్రభుత్వం ఆర్థిక సం క్షోభాన్ని ఎదుర్కొన్నా సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగనన్నదేనన్నారు. సీఎంకు ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ప్రతి పక్షాలకు నిద్రపట్టడం లేదన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతిహామీని నెరవేర్చిన ముఖ్యమం త్రి ఒక్క జగనన్నే అన్నారు. మండల కన్వీనర్, ఎం పీపీ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు కార్పొరేషన్ డైరక్టర్‌లు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

■ పంగులూరు మండల పరిధిలోని అలవలపాడులో సచివాలయ కన్వీనర్ రాధాకృష్ణ ఆధ్వర్యంలో 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం నిర్వహించారు.

బల్లికురవ: జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో భాగంగా సోమవారం వేమవరం, బల్లికురవ, కొత్తూరు, కొప్పరపాడు గ్రామాల్లో సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాల బ్రోచర్లు పంపిణీతో ఇంటిం టికి స్టిక్కర్లు అంటించారు. గరికపాటి వీర నాగేశ్వర రావు, షేక్ శ్రీనువలి, జానయ్య, దానా నాయక్, తదితరులు పాల్గొన్నారు.


అలవలపాడులో స్టిక్కర్ అంటిస్తున్న సచివాలయ కన్వీనర్

అద్దంకి రూరల్: మండల జేసీఎస్ ఇన్‌చార్జి ఇస్తర్ల వెంక టరావు, మండలంలోని జార్లపాలెం గ్రామంలో, కలవ కూరు, అద్దంకి పట్టణంలోని పలు వార్డులో సచి వాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్ల ఆధ్వ ర్యంలో జగనన్నే మా భవిష్యత్ నిర్వహించారు. కార్య క్రమంలో గ్రామ సర్పంచ్ మల్లవరపు మహేష్, సచివా లయ కన్వీనర్లు, మాలాది పోతురాజు సీహెచ్ శివకృ ష్ణారెడ్డి, మల్లవరపు మౌనిక, గృహసారథులు, వలం టీర్లు పాల్గొన్నారు.


అద్దంకిలో బ్రోచర్లు అందజేస్తున్న జేసీఎస్, సర్పంచ్, గృహసారథులు


వేమవరంలో బ్రోచర్లు అందజేస్తున్న నాయకులు

గడప గడపలో 'మా నమ్మకం నువ్వే జగనన్న'


నేతన్నతో మాట్లాడుతున్న నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటేష్

● నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్

చీరాల రూరల్: అడుగు పెడుతున్న ప్రతి గడపలో సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిపై ఊహించని అభి మానం వెల్లువెత్తుతోందని నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ పేర్కొన్నారు. సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మండలం తోటవారిపాలెం సచివాలయం-2లో నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులతో మాట్లాడుతూ నాలుగేళ్ల కాలంలో సంక్షేమ పథకాలు అమలు చేసి చరిత్ర సృష్టించాడన్నారు. గతంలో నాయకులు కేవలం ఇళ్లల్లోనే ఉంటూ కాలం సాగిం చేవారన్నారు. కానీ నేడు ఎమ్మెల్యేలు కాని, నాయ కులు కాని ప్రజల్లో తిరిగేలా చేసిన ఏకైక సీఎం జగనే అని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఈకార్యక్రమం ఏర్పాటు చేశామని తెలిపారు. అనం తరం లబ్ధిదారులకు కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చీరాల ఎంపీడీవో నేతాజీ, చీరాల మండలం ఆర్బీకే చైర్మన్ కావూరి రమణారెడ్డి, ఏపీఎం సుబ్బారావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు,నాదెండ్ల కోటేశ్వరరావు, నాదెండ్ల సురేష్, దేగల చిన్న,దేగల నాగేశ్వరరావు, గడ్డం సిద్దు, శీలం వెంకటేశ్వరమ్మ, బండారు జ్వాల, గొలకారం సాం బశివరావు, చినం చిట్టి బాబు, పర్వతనేని శ్రీను, అందే సాంబయ్య, గుత్తి శ్రీను, నాదెండ్ల ప్రతాప్, యడ్లపోలి చిరంజీవి, దేగల ప్రసాద్, సలగల మాణి క్యరావు, షేక్ మస్తాన్, అక్కల శ్రీనివాస రెడ్డి,గడ్డం శ్రీను, బొమ్మిడి నాగరాజు, గోలి గంగాధర్ తదిత రులు పాల్గొన్నారు.

జగనన్నతోనే మా భవిష్యత్..

■ మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డుకౌన్సిలర్ మల్లెల లలిత రాజశేఖర్ ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. సచి వాలయ కన్వీనర్లు పులి పాటి సుప్రియ, మేకల మేరీ, గోపతోటి లక్ష్మి, నాయకులు కొదమల సందీప్, కాగితాల ఉదయ్ కిరణ్ పాల్గొన్నారు. 27వ వార్డ్ నాయకులు డొక్కా ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఇంటింటికీ స్టిక్కర్లు అంటించారు. కన్వీనర్లు కొమ్ము ప్రమీల, జగ్గారావు గృహ సారథులు ఎలీషా, కమల్, రాజశేఖర్, రవీం ద్రబాబు పాల్గొన్నారు. ఉజిలిపేట సచివాలయ పరి ధిలో వార్డ్ కౌన్సిలర్ శ్రీ కంపా అరుణా, కన్వీనర్లు కట్ట రాము, షైక్ షానాజ్, కాగితాల ప్రకాశరావు, గృహసారథులు మద్దిరాల విజయలక్ష్మి, బొల్లా రాం బాబు, నాయకులు మద్దిరాల బాలసౌరి ,కట్టా శాం సన్, కొమ్మూరి రాజేష్, వల్లూరి వెంకటస్వామి, కట్టా కిశోర్ పాల్గొన్నారు. గవినివారిపాలెం పం చాయతి ఎస్సీ కాలనీ సచివాలయం 2 లో మాజీ ఎంపీపీ గవిని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జగనన్న మా భవిష్యత్- వెంకటేష్ అన్న మా నమ్మకం కార్య క్రమం నిర్వహించారు. నాయకులు గవిని సాం బయ్య, గవిని కోటేశ్వరరావు, గవిని రామకృష్ణ, గవిని బుజ్జి, గవిని ప్రసాద్ గవిని మణికుమార్, ఉసా చిన్న జంగిలి, గోపి, సాంబయ్య, పాపారావు, బత్తుల చలపతి, బత్తుల కరుణ బత్తుల రోశయ్య పాల్గొన్నారు.


గవినివారిపాలెంలో..


వార్డు కౌన్సిలర్ కంపా అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో